www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 22 ఆగస్టు 2025

నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యం మేరకు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి, ఎంఎ ట్యాంకులు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి కలెక్టర్‌తోపాటు జెసి అదితి సింగ్ హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రస్తుతం విరివిగా కురుస్తున్నందున జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని తెలిపారు.

అంగన్వాడీలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి

యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి - సిడిపిఒ కార్యాలయం వద్ద ధర్నా

కడప అర్బన్: అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడుతున్న బి. లక్ష్మీదేవి

ప్రజాశక్తి-కడప అర్బన్

కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీదేవి డిమాండ్ చేశారు. గురువారం అర్బన్ ప్రాజెక్ట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అఖిలభారత అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ధర్నా చేపట్టామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై గంటకో యాప్‌ను రూపొందించి అంగన్వాడీ కార్యకర్తలను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. పాలకులు, అధికారుల ఒత్తిడితో కార్యకర్తలు అనారోగ్యంతో పాటు గుండె జబ్బుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడూ ప్రభుత్వం సమన్వయం చేయటం పరిపాటి, కానీ ప్రతి విషయానికి యాప్‌ల ద్వారా అప్లోడ్ చేయాలని వేధించడం సరికాదని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో సరైన సిగ్నల్స్ లేక అంగన్వాడీ కార్యకర్తలు అవస్థలు పడుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని తెలిపారు. స్థానికంగా అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించలేని ప్రభుత్వాలు అధిక ధరల బారాలు మోపి వారిని మరింత అప్పుల ఊబిలోకి దించుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాల విధానాలతో నిత్యావసరక సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వం మాత్రం అరకొర మెనూ ఛార్జీలు అమలు చేస్తూ వాటిని సైతం నెలల తరబడి చెల్లించకపోవడంతో నెలకు సుమారు రూ.3 వేలు పైబడి అంగన్వాడీ కార్యకర్తలు అప్పులు చేసి చిన్నారులకు, లబ్ధిదారులకు భోజన వసతి కల్పించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. స్కీమ్ వర్కర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలను దగా చేస్తుందని చెప్పారు. ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని, వేధింపులకు చిరునామాగా మారిన యాప్ లను రద్దుచేసి, ఒక యాప్ ద్వారా మాత్రమే విధులు నిర్వహించేలా కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన వివరాలను ఆన్‌లైన్ చేయడంలో మురాయిస్తున్న మొబైల్ ఫోన్ల స్థానంలో నూతన అత్యాధునిక సాంకేతికత కలిగిన మొబైల్ ఫోన్లను అందించాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలతో పాటు లబ్ధిదారుల మద్దతుతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎంపీ అంజలి దేవి, వినీల, మెర్సీ, సునీత, కమల, హేమ, వసుంధర, జయలక్ష్మి పాల్గొన్నారు. **బద్వేలు :** ఎపి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)బద్వేలు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర శిశు అభివృద్ధి అధికారి (సిడిపిఒ) కార్యాలయం వద్ద ధర్నా గురు వారం నిర్వహించారు. అనంతరం సిడిపిఒ శ్రీదేవికి వినతి పత్రం సమర్పిచారు. ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై గంటకో యాప్‌ను రూపొందించి అంగన్వాడీ కార్యకర్తలను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ కె.నాగేంద్రబాబు, కో - కన్వీనర్ పి.సి.కొండయ్య, యూనియన్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు కె. సుభాషిని, ప్రాజెక్టు నాయకులు జయప్రద, కళావతి,కె.వి సుభాషిణి, సుజాత, రత్న, అమ్మణ్ణి, సుధా,శోభ, సుభద్ర, నాగలక్ష్మి పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** అంగన్వాడీలకు వేతనాలు పెంచి, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవి తెలిపారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద వారు పలు డిమాండ్ల పై ధర్నా నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ ఆఫీసులోని ఇన్‌ఛార్జి సిడిపిఒ సైరా భానుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష ,కార్యదర్శి వి. భాగ్యలక్ష్మి, కె లక్ష్మీదేవి, యూనియన్ గౌరవాధ్యక్షులు జి.ఏసుదాసు, సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, ఉపాధ్యక్షుడు ఏ వినయ్ కుమార్, అంగన్వాడీ వర్కర్స్ యూని యన్ నాయకులు కుల్లాయమ్మ, జ్యోతి, మేరీ , రమాదేవి , అలేఖ్య, లక్ష్మీకళ, లక్ష్మీ కుమారి, కృపామని, హసీనా, మరియమ్మ ,అమ్ములు, చంద్రిక, సువర్ణ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **ముద్దనూరు :** అంగన్వాడీలకు పని భారం తగ్గించి కనీస వేతనం రూ.26వేలతో గ్రాట్యుటీ అమలు చేసి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని సిఐటియు మండల అధ్యక్షులు డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు సిడిపిఒ కొండమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రమీల, భవాని, ప్రభావతి, పద్మావతి, సుబ్బలక్ష్మి, వెంకటసుబ్బమ్మ, సులోచన పాల్గొన్నారు.

బద్వేల్ : సిడిపిఒకు వినతి పత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

అదానికి భూములు ధారాదత్తం

- 33 ఏళ్ల లీజుకు 1,200.05 ఎకరాలు
- వద్దిరాల, దొడియం మండలాల్లో సేకరణ
- 4 వేల మంది అంగన్వాడీలకు గ్రాట్యుటీ ఊరట
- మంత్రివర్గ సమావేశంలో ఆమోదం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండల పరిధిలోని దొడియం, వద్దిరాల గ్రామాలకు చెందిన 1200.05 ఎకరాల ప్రభుత్వ భూములను ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రయివేటు లిమిటెడ్ ద్వారా అదానీ సోలార్ ఎనర్జీకి కేటాయిస్తూ మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపారు. జిల్లాలో అదానీ గ్రీన్ ఎనర్జీ ఎపి ఎయిట్ ప్రయివేటు లిమిటెడ్ పేరుతో 250 మెగావాట్ల సోలార్ పవర్ ఏర్పాటు చేసేందుకు 33 ఏళ్లకు లీజు ప్రాతిపదికన కేటాయించింది. దొడియం గ్రామం (5)లో గతంలో స్వాధీనం చేసుకున్న భూములకు రూ.మూడు లక్షలకు మార్కెట్ విలువలో 10 శాతం, వద్దిరాల గ్రామానికి సంబంధించి రూ.6.25 లక్షలకు గత ఐదేళ్ల బ్లాక్ లీజు అద్దెపై 10 శాతం పెంచడం ద్వారా బిఎస్ఒ సాధారణ షరతులకు లోబడి కేటాయించింది. వీటికి ప్రతి ఐదేళ్లకు ప్రతి బ్లాక్‌లో 10 శాతం మొత్తాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. జిఒ 571 రెవెన్యూ మదింపు ప్రకారం, వద్దిరాల గ్రామసభ తీర్మానం, ఇతర సాధారణ షరతులకు లోబడి ఉండనున్నట్లు తెలిపింది. కూటమి సర్కారు తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో అంగన్వాడీలకు ఇచ్చిన గ్రాట్యుటీ హామీని అమలుకు నిర్ణయించింది. జిల్లాలోని 12 వేల అంగన్వాడీలకు లబ్ది చేకూరనుంది. జిల్లాలోని 2,387 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో సుమారు నాలుగు వేల మందిలో 62 ఏళ్లు పైబడిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ బదులుగా అంగన్వాడీ వర్కర్లు, మినీ, మెయిన్ వర్కర్లకు రూ.లక్ష, అంగన్వాడీ హెల్పర్లకు రూ.40 వేలు గ్రాట్యుటీ చెల్లించడానికి జిఒ ఎంఎస్‌నెంబర్-8 ర్యాటిపై చేయాలని మహిళాభివృద్ధి, శిశుసంక్షేమం, సీనియర్ సిటిజన్‌శాఖ చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలపడం గమనార్హం.

ఉరేసుకుని ఒంగోలు

ట్రిపుల్‌ఐటి విద్యార్థి ఆత్మహత్య

- మృతదేహాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ
- విద్యార్థి మృతిపై మంత్రి లోకేష్ ఆరా
- క్యాంపస్‌లో విషాదఛాయలు

మృతిచెందిన విద్యార్థి నరసింహనాయుడు

నరసింహనాయుడు (ఫైల్)

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్‌జియుకెటి పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లో ఉన్న ఒంగోలు ట్రిపుల్ ఐటికి చెందిన విద్యార్థి గురుగుబిలి నరసింహ నాయుడు (17) గురువారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. ఇడుపులపాయలో ఉన్న ఒంగోలు, ఇడుపులపాయ ట్రిపుల్ ఐ క్యాంపస్‌ల్లో విషాద ఛాయలు అలు ముకున్నాయి. ట్రిపుల్‌ఐటి అధికారుల వివరాల మేరకు.. శ్రీకాకుళం జిల్లా ఎద్చల్ మండలం షేర్ మహ్మదాపురం గ్రామానికి చెందిన అప్పలనాయుడు, రాజులమ్మల కుమారుడు నరసింహనాయుడు ఇడుపులపాయ క్యాంపస్‌లోని ఒంగోలు ట్రిపుల్ ఐటిలో పియుసి - 2 (ఇంటర్ రెండవ) చదువు తున్నాడు. ఇడుపులపాయ క్యాంపస్‌లోని బాలురుకు చెందిన పాపాఘ్ని హాస్టల్‌లో నరసింహ నాయుడుతో పాటు మరో ఐదుగురు విద్యార్థులకు అధికారులు వసతి కల్పించారు. చదువులో మంచి పట్టు ఉన్నప్పటికీ మనస్థాపానికి గురైన నరసింహ నాయుడు గురువారం తెల్లవారుజామున హాస్టల్ సమీపంలో ఉన్న బాత్రూంలోకి వెళ్లి నైలాన్ తాడుతో బాత్రూం కిటికికి తాడు వేసుకొని ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎంత సేపటికి బాత్రూంలో నుండి విద్యార్థి రాక పోవడంతో తోటి స్నేహితులు బాత్రూం తలుపులు కొట్టగా పలకక పోవడంతో అనుమానంతో సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది హాస్టల్‌లోని బాత్రూం తలుపులు పగుల కొట్టి చూడగా కిటికి నరసింహ నాయుడు వెళ్లాడుతూ కన్పించాడు. తాడు ఇప్పి కిందకు దించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పుటికే విద్యార్థి మృతి చెందాడని వైద్యులు తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షల్లోనూ నరసింహ నాయుడు మంచి మార్కులు సాధించినట్లు ట్రిపుల్ ఐటి డైరెక్టర్ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా పేర్కొన్నారు. అతనికి ట్రిపుల్ ఐటిలో చదవడం ఇష్టం లేనట్లు తెలిసింది. విద్యార్థి తండ్రి అప్పల నాయుడు గతంలోనే మృతి చెందారు. తల్లి రాజులమ్మ నర్సుగా పని చేస్తూ కుమారుడిని చదివించుకుంటుంది. పదోతరగతిలో 566 మార్కులు సాధించడంతో 2024ఎడాదిలో ఒంగోలు ట్రిపుల్ ఐటిలో సీటు వచ్చింది. తాను నర్సింగ్ చేయాలని నరసింహనాయుడు అప్పుడప్పుడూ తమతో చెప్పేవాడని స్నేహితులు తెలిపారు. నర్సింగ్ చేయాలనే కల విద్యార్థిలో ఉండేదని అధికారులు అంటున్నారు. విద్యార్థి మృతి చెందిన విషయం తల్లి రాజులమ్మకు కూడ సమాచారం ఇచ్చినట్లు డైరెక్టర్ గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ తెలిపారు. తోటి విద్యార్థులతోనూ ఆత్మహత్య చేసుకొంటానని చెప్పుతుండే వాడని అయితే సిల్లీగా తీసుకొనే వారమని స్నేహితులు తెలిపారు. మృతున్ని తల్లి వస్తే తప్ప మరిన్ని విషయాలు బయటికి వచ్చే అవకాశం ఉందని డైరెక్టర్ తెలిపారు. నాలుగు రోజులుగా మృతి చెందిన విద్యార్థి ఒక మూడ్‌లో ఉండేవాడని విద్యార్థులు తమ దృష్టికి తెచ్చినట్లు చెప్పారు. విద్యార్థి సెల్ ఫోన్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకొని మృతి చెందడానికి ముందు సెల్ ఫోన్‌లో ఎవరి ఎవరితో చాటింగ్ చేశాడన్నా వాటిపై కూడా ఆరాతీస్తున్నారు. చదువులో బాగా రాణిస్తున్నప్పుటికి నరసింహ నాయుడు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు అనే దానిపై అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ట్రిపుల్ ఐటి అధికారులు ఆర్కేవ్యాలీ పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఉసలయ్య తెలిపారు. ఇదీలా ఉండగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విషయం తెలిసిన వెంటనే ట్రిపుల్‌ఐటి అధికారులతో విద్యార్థి ఆత్మహత్యపై ఆరాతీశారు.

విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం : ఎమ్మెల్సీ

ఇడుపులపాయ క్యాంపస్ ఉన్న ఒంగోలు ట్రిపుల్ ఐటి విద్యార్థి నరసింహ నాయుడు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న విద్యార్థి మృతదేహన్ని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పులివెందుల ఇన్ ఛార్జ్ ధృవకుమార్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేష్ వేర్వేరుగా సందర్శించారు. సంఘటన పై ట్రిపుల్ ఐటి డైరెక్టర్‌తో, మృతుని రూమ్‌మేట్ విద్యార్థులతో ఎమ్మెల్సీ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపస్‌లో ఇలాంటి ఘటనలు జరగడం చాలా దురదృష్టకరం అన్నారు. విద్యార్థులు ఎవరైనా మానసికంగా ఇబ్బందులు పడుతుంటే అలాంటి వారికి అధికారులు కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలపై పోలీసు అధికారులు విచారణ చేస్తున్నట్లు చెప్పారు. మానసిక ఒత్తిడి తట్టుకోలేకనా, చదువుతో ఇబ్బంది పడుతున్నడా, కుటుంబ సమ స్యలా, కళాశాలలో ఇతర సమస్యలా అనే వాటిపై సమగ్ర దర్యాప్తు చేస్తే విషయం బయట పడుతుందని చెప్పారు. ట్రిపుల్‌ఐలో అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధృవ కుమార్ రెడ్డి ఆరోపించారు. సమగ్ర దర్యాప్తు జరిపి మృతి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థి మృతిపై ఆరా తీస్తున్న అధికారులు

ఇడుపులపాయ క్యాంపస్ లోని ఒంగోలు విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడంతో ఆర్‌జియుకెటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒంగోలు ట్రిపుల్ ఐటిలో అధికారులు విచారణ చేపట్టారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు గురువారం విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. విచారణ కమిటీ అధికారిగా నూజివీడు ట్రిపుల్ ఐటిక్యాంపస్‌లోని సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎస్.ఎస్.వి. గోపాల్‌రాజును నియమించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటి క్యాంపస్‌లలోని విద్యార్థులతో ఘటనపై ఆరా తీశారు. సమగ్రంగా విచారణ చేసి త్వరితగతిన విద్యార్థి మృతికి గల కారణాలను నివేదిక రూపంలో న్నతాధికారులకు సమర్పిస్తామని కమిటీ అధికారులు తెలిపారు.

విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మికులతోనే

ఖాళీలు భర్తీ చేయాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్ : విద్యుత్ శాఖలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులతోనే ఖాళీలను భర్తీ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో యుఇయు జిల్లా కమిటీ సమావేశం మధుసూదన్‌నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీలు ఉన్నా పోస్టులన్నీ రాష్ట్రంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2022 పిఆర్‌సి అరియర్స్‌ను వెంటనే కార్మికులకు ఇవ్వాలని పేర్కొన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పైన ప్రతి కార్మికుడు సంతకాల సేకరణ చేసి ముఖ్యమంత్రికి సెప్టెంబర్ మొదటి వారంలో ఇస్తామని తెలిపారు. ఖాళీ పోస్టులన్నీ విద్యుత్ కాంటాక్ట్ కార్మికులతోనే భర్తీ చేయాలని చెప్పారు. ఆ తర్వాతనే మిగతా పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి రిక్రూట్మెంట్ చేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాన్స్‌కోలో ఖాళీగా ఉన్న సబ్ ఇంజినీర్ పోస్టులన్నీ ప్రస్తుతం పని చేస్తున్న హైస్కిల్డ్ కార్మికులతోనే భర్తీ చేయాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా రూ. కోటి ఇన్సూరెన్స్ కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20, 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేయాలని, 2022 పిఆర్‌సి అరియర్స్ ను రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా ఇవ్వాలని పేర్కొన్నారు. కొత్త ఆపరేటర్లందరికి పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ స్కిల్ చేసి వేతనం ఇవ్వాలని తెలిపారు. ప్రతి సబ్ స్టేషన్‌లో నైట్ వాచ్ వినియో గించాలని, కార్మికులకు అనారోగ్యం పాలైనా, యాక్సిడెంట్ గురైనా ఉచిత వైద్యం కోసం అన్‌లిమిటెడ్ హెల్త్ కార్డులను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యుఇఇ యు జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రమేష్, సాయి, సుబ్బరాయుడు, జిల్లా కమిటీ సభ్యులు నరసింహులు, పెద్దయ్య, హరి నాథ్, డివిజన్ కార్యదర్శి పి.సి. కొండయ్య, డివిజన్ నాయకులు కుమార్, చంద్రమౌళి, కార్మికులు రాఘవ, అనిల్ కుమార్ రెడ్డి, రవికుమార్, నాగేంద్ర పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె సిఐగా నాగభూషణ్

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె : పట్టణ పోలీస్ స్టేషన్ సిఐగా ఎం.నాగభూషణ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న డి.శివ శంకర్ నాయక్ ఎస్‌బిఐ-2 కడపకు బదిలీ అయ్యారు. నాగభూషణ్ బద్వేల్ రూరల్ సిఐగా పనిచేస్తూ బదిలీపై సికె దిన్నెకు వచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరికైనా అన్యాయం జరిగితే నిర్భయంగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చున్నారు. వాస్తవాలు పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. శాంతి భద్రతల పై ప్రత్యేక దృష్టి సాధిస్తామని అసంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.

సింగిల్ విండో అధ్యక్షుడికి సన్మానం

ప్రజాశక్తి - చెన్నూరు : చెన్నూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ముండ్ల శ్రీనివాసులురెడ్డిని మండల విలేకరుల సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయులు శాలువాతో సత్కరించారు. అనునిత్యం ప్రజాసేవలో ఉండడంతోపాటు పేదల సంక్షేమ పథకాలు అమలుకు అహర్నిశలు కృషి చేస్తూ చేస్తూంటారని వారు పేర్కొన్నారు.వార్తాపత్రికలపైనా, పాత్రికేయులపైనా ఉన్న గౌరవంతోనే సత్కారించామన్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు ఆర్ కొండారెడ్డి, ఎల్ సుబ్బారెడ్డి, లగిడి శివప్రసాద్, చీర్ల చెన్నయ్య యాదవ్ , మల్లికార్జున పాల్గొన్నారు.

డాక్యుమెంట్ల ధృవీకరణకు హాజరుకావాలి : ఎస్పి

ప్రజాశక్తి - కడప అర్బన్

కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు ఈనెల 25, 26వ తేదీల్లో ఉదయం 9 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో హాజరుకావాలని ఎస్పి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత డిసెంబర్, జనవరిలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో నిర్వహించిన కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరైన అభ్యర్థుల్లో, సివిల్, ఎపిఎస్‌పి విభాగాల్లో ఎస్‌సిటి- పిసిగా తుది రాత పరీక్షలో ఎంపికైన అభ్యర్థులు తమ డాక్యుమెంట్స్ తీసుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో హాజరుకావాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు జతపరిచిన ఒరిజినల్ సర్టిఫికెట్లు గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, ఆరు పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలతో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

మట్టి విగ్రహాలను వాడుదాం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప అర్బన్

సహజ రంగులతో తయారు చేసిన మట్టి గణేష్ విగ్రహాలను వాడి వాటిని ప్రోత్సహించాలని, పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యతగా చేయూతను అందిద్దామని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. వినాయక చవితి విశిష్ఠతను కాపాడేందుకు మనమందరంసమిష్టిగా కృషిచేయడం వల్ల ఒక గొప్ప మార్పును సాధించవచ్చునన్నారు. మన చెరువులు, జలవనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిందామన్నారు. నీటిలో విష రసాయన వ్యర్థాలు కలవడం వల్ల ఊపిరితిత్తులతో పాటు, చర్మ, రక్త, కంటి సంబంధ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ మట్టితో తయారుచేసిన వినాయకుని ప్రతిమలను వినియో గించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.

పోస్టర్ ఆవిష్కరించిన జెసి.. పర్యావరణం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం రాబోవు వినాయక చవితికి మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించాలని పర్యావరణ కాలుష్య నివారణకు అందరం పాటు పడదామని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తెలిపారు. గురువారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 'మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపా డుదాం' అనే పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం అవ్వా లన్నారు. వాతావరణ కాలుష్యం కారణంగా వాతావరణంలో మార్పులు సంభవిస్తూ వస్తున్నాయన్నారు . కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శి ఆదిల్, నగర కార్యదర్శి విజయ్, నాయకులు వంశీ పాల్గొన్నారు.

విద్యార్థులకు మానసిక దృఢత్వం అవసరం

ప్రజాశక్తి - కడప అర్బన్

మానసిక దృఢత్వం విద్యార్థులకు ఎంతో అవసరమని రిమ్స్ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆర్. వెంకటరాముడు అన్నారు. గురువారం కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు మానసిక దినోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యానికి విద్యార్థులు ఇచ్చే ప్రాధాన్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు. కళాశాల దశలోకి అడుగుపెట్టే విద్యార్థులు ఎదుర్కొనే మానసిక సవాళ్లను వివరించి, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ స్థిరత్వం, ధైర్యాన్ని పెంపొందించుకోవడం వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు. 15-25 సంవత్సరాల వయస్సు గల యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని తీవ్రంగా ఉండడం ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. ఆసక్తి, తోటి పిల్లల ఒత్తిడి కారణంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు లోనవుతారని, అది త్వరగా అలవాటుగా మారి జీవితాన్ని దెబ్బతీయగలదని వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్, హెచ్ అండ్ ఎస్ విభాగ అధిపతి డాక్టర్ వి.రామచంద్రారెడ్డి, ఇండక్షన్ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ టి.రమేష్ బాబు, మేరీ జాస్మిన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ వెంకటరాముడును సన్మానిస్తున్న కళాశాల ప్రతినిధులు

కరాటే క్రీడాకారులను అభినందించిన డిఇఒ

ప్రజాశక్తి - కడప అర్బన్

జాతీయస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన కడప జెన్ షిటోర్ యు కరాటే విద్యార్థులను డిఇఒ షంషుద్దీన్ గురువారం అభినందించారు. ఈనెల 25 నుంచి 27 వరకు హర్యానాలోని కురుక్షేత్రంలో నిర్వ హించబోయే కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేషనల్‌కు కడప విద్యార్థులు పదిమంది ఎంపికైన సందర్భంగా డిఇఒ తమ కార్యాలయంలో విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెన్ షిటోర్ యు కరాటే - డూ అసోసియేషన్ కోచ్ విజయ్ శిక్షణలో కడప నుంచి అధిక సంఖ్యలో కరాటే స్టూడెంట్స్ పాల్గొని విజేతలుగా నిలవడం శుభపరిణామం అన్నారు. ఓపెన్ స్కూల్ జిల్లా కో - ఆర్డినేటర్ సాంబశివరెడ్డి, కోచ్ విజయ్ పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులతో డిఇఒ షంషుద్దీన్

విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో మెలగాలి : సిఐ

ప్రజాశక్తి- కడప అర్బన్ : విద్యార్థి దశ నుంచే బాల, బాలికలు క్రమశిక్షణతో మెలగాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సిఐ జి.ఈదురు బాషా పేర్కొన్నారు. గురువారం ఆలంఖాన్ పల్లిలో ఉన్న జడ్‌పి హైస్కూల్లో ఎస్‌పి ఇ.జి. అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ముందుకు సాగితేనే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలిపారు. బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి, సమాజానికి, దేశానికి సేవ చేయాలని కోరారు.

సిఎంను కలిసిన పెద్దదర్గా పీఠాధిపతి ఆరిఫుల్ల హుస్సేని

ప్రజాశక్తి - కడప అర్బన్ : అమీన్ దర్గా పీఠాధిపతి హజ్రాత్ కె.ఎస్.ఎస్. అరిఫుల్లాహ్ హుస్సేని గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విజయవాడలోనే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డితో కలసి సిఎం వద్దకు వెళ్లారు. దర్గా అభివృద్ధి కోసం వినతిపత్రం అందజేశారు. దర్గా అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డిసిఇబి హాల్ నిర్మాణానికి సహకరించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లాలోని పదివేల మంది ఉపాధ్యాయులకు సంబంధించిన జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్ కార్యాలయ (డిసిఇబి) నిర్మాణానికి సహకరించాలని కడప జిల్లా ఎస్‌టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ బాష, సంగమేశ్వర్ రెడ్డి జిల్లా పరిషత్ సిఇఒ ఓబులమ్మకు విజ్ఞప్తిచేశారు. గురువారం వారు ఆమెను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1997 నుంచి అప్పటి జిల్లా పరిషత్ చైర్మన్ తులసిరెడ్డి నిర్మించినా డిసిఇబి హాల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు సంబంధించిన పరీక్షల నిర్వహణ, ప్రశ్నాపత్రాల రూప కల్పన, ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ విద్యారంగా సమస్యల పైన సమావేశాల నిర్వహణకు చక్కగా ఉపయుక్తంగా ఉండేదని చెప్పారు. ప్రస్తుతం హాల్ లేక ఉపాధ్యాయులకు విద్యాశాఖ మండల, అధికారులకు చాలా ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. అలాగే ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ నాన్ రిఫండ్ లోన్‌కు సంబంధించి చాలా తక్కువ శాతం రుణాలు మంజూరు చేస్తున్నారని తెలిపారు.

'ఐసిఎంఆర్'కు రిమ్స్ విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - కడప సిటీ

కడప ప్రభుత్వ వైద్య కళాశాల అనాటమీ విభాగానికి చెందిన ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థిని శ్రేయ శరత్ కృష్ణన్ భారత ప్రభుత్వ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) ప్రాజెక్టులో ఎంపికయ్యారు. ఈ ప్రాజెక్టుకు ఆమెకు గైడుగా ప్రొఫెసర్, హెఒడి డాక్టర్ మారుతీరామ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సోఫియా వ్యవహరించారు. శ్రేయ ఎంపికకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జమున అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, బయో కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు. **రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో కడప ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థిని విజయం** తిరుపతిలో ఎపి స్టేట్ పల్మనాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో కడప ప్రభుత్వ వైద్య కళాశాల రెండవ సంవత్సరం పీజీ పల్మనాలజీ విద్యార్థిని డాక్టర్ భువనేశ్వరి ప్రథమ బహుమతి సాధిం చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీ. జమున, పల్మనాలజీ విభాగాధి పతి డాక్టర్ నూకరాజు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్, ఇతర అధ్యాపకులు ఆమెను అభినందించారు. విద్యార్థులు అంకితభావంతో చదువుతున్నారని, వారి ప్రతిభను గుర్తించి మరింత ప్రోత్సాహం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉన్న పరిశోధన, విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయని ఆమె చెప్పారు.

డాక్టర్ భువనేశ్వరిని అభినందిస్తున్న ప్రిన్సిపల్

పులివెందుల జడ్‌పిటిసి లతను సన్మానిస్తున్న సిఎం చంద్రబాబు

టిడిపినే విజయం సాధించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కడప జిల్లాలో ఏ ఎన్నికలు జరిగినా టిడిపినే విజయం సాధించేందుకు ఐక్యంగా కృషి చేయాలని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో గురువారం పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానాలను తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలుచుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. పులివెందుల జడ్‌పిటిసి లతను ముఖ్యమంత్రి ఘనంగా సన్మానించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ 40ఏళ్లుగా పులి వెందులలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఏనాడు ఎన్నికలు జరగలేదన్నారు. ఈ జడ్‌పి టిసి ఉప ఎన్నికల్లో పులివెందుల ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించుకొని టిడిపికి విజయం చేకూర్చారన్నారు. ఇక ఏ ఎన్నికలోనైనా టిడిపి నాయకులు ఐకమత్యంతో పనిచేసి, ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలని జిల్లా నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేసినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు.

సొసైటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న మార్తల నరసింహారెడ్డి

రైతుల అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

రైతుల అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సూచించారు. అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవస్థానం ఆవరణలోని టిటిడి కల్యాణ మండపంలో గురువారం అల్లాడుపల్లె సహకార సంఘం చైర్మన్‌గా మార్తల నరసింహారెడ్డి, సభ్యులుగా మేకల సుదర్శన్, గోసుల వీరారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లాడుపల్లె సొసైటీ 1976లో ప్రారంభమై, ఎంతోమంది రైతుల అభివృద్ధికి సహకారం అందిస్తోందన్నారు. సొసైటీలో రుణం తీసుకుంటే సబ్సిడీ పోనూ పావలా వడ్డీ మాత్రమే పడుతుందన్నారు. 2వేల మంది రైతులకు సొసైటీలో రూ.11కోట్ల రుణాలు ఉన్నాయన్నారు. వాటిని పొరపాటు జరగకుండా వసూలు చేయాలన్నారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా చైర్మన్ నరసింహారెడ్డి, కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే ఎం.లింగారెడ్డి, సొసైటీ డిసిఎం వెంకటసుబ్బయ్య, ఎస్డీఎల్ సిఒ బ్రహ్మానందరెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ డి.గురివిరెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్‌రెడ్డి, నాయకులు వైవి సుబ్బారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలు రామ్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

దువ్వూరు : దువ్వూరు సహకార సంఘం చైర్మన్‌గా పోలు రామ్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయనను అభినందించారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే

సోమిరెడ్డిపల్లి సహకార పరపతి సంఘం చైర్మన్‌గా సాంబశివారెడ్డి

బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని దిరసవంచ పంచాయతీలో చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గురువారం భూమిపూజ చేశారు. ఆయనతోపాటు టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి, ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి, పోల్‌రెడ్డి, వేల్పుల భాస్కర్ ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే, మండల నాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే, నాయకులు సోమిరెడ్డిపల్లి సహకార పరపతి సంఘం చైర్మన్‌గా సాంబశివారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు.

మంచానికే పరిమితమయ్యాను.. పింఛను ఇప్పించండి ఎమ్మెల్యే సార్..!

మండల కేంద్రంలో ఎనిమిదేళ్లుగా మంచానికే పరిమితమైన గంగిరెడ్డి రాజశేఖరరెడ్డి (బాబు) ప్రభుత్వం ఇచ్చే పింఛన్ రూ.15వేలు కోతకు గురైంది. ఒక్క అడుగు కూడా వేయలేని నాలాంటి వారికా పింఛన్ రూ.6 వేలకు తగ్గించడమని బాధితుడు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ వద్ద విలపించాడు. దయ ఉంచి రూ.15వేలు పింఛన్ ఇప్పించాలని వేడుకున్నాడు. గత వైసిపి ప్రభుత్వంలో రూ.15వేలు వచ్చేది అని తెలిపాడు.

జన సురక్ష బీమా పథకం ఎంతో ఉపయోగకరం

సింహాద్రిపురం : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నూతనంగా ప్రవేశపెట్టిన జన సురక్ష బీమా పథకం ఎంతో ఉపయోగకరమని ఆ బ్యాంక్ మేనేజర్ కృష్ణ కిషోర్ పేర్కొన్నారు. స్థానిక బ్యాంకు కార్యాలయంలో ఖాతాదారులకు జనని సురక్ష బీమా పథకంపై అవగాహన కల్పించారు. ఎంతో ప్రయోజనకరమైన జన సురక్ష, జీవనజ్యోతి బీమా యోజన పథకాలను ప్రతి ఖాతాదారుడు సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఉన్నతాధికారుల మేరకు చర్యలు తీసుకుంటాం

చాపాడు : 3,4,5 తరగతులు మోడల్ పాఠశాలలో విలీనంపై రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ మేరకు చర్యలు తీసుకుంటామని డిఇఒ శంషుద్దీన్ తెలిపారు. చియ్యపాడు ఎస్సీ కాలనీలోని పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులతో గురువారం అయన మాట్లాడారు. సోమ వారం విద్యార్థులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే. కలెక్టర్ ఆదేశాల మేరకు డిఇఒ ఆ పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల తల్లి దండ్రుల అభిప్రాయాలను కలెక్టర్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అప్పటివరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. టీచర్లను బోధనేతర కార్యక్రమాల నుంచి మినహాయించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యామసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో డిఇఒకు వినతిపత్రం అందజేశారు. ఎపిటిఎఫ్ చాపాడు మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రాజారెడ్డి, మల్లిఖార్జున, జిల్లా కౌన్సిలర్లు సుబ్బయ్య, అప్సర్ పాషా పాల్గొన్నారు.

డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

వ్యవసాయ బోర్ల స్టార్టర్లు, కేబుల్ వైర్లు అపహరణ

కొన్నేళ్లుగా కేబుల్ వైర్లను చోరీ చేస్తున్న దొంగల ముఠా - అరికట్టాలని రైతుల వేడుకోలు

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీ, మండల పరిధిలోని మిట్టమానుపల్లెలో గురువారం రాత్రి బోర్లకు సంబంధించిన స్టాటర్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్‌లోని వైర్లు భారీగా అపహరించారు. బాధితులు అందించిన వివరాల ప్రకారం.. రాత్రి సమయంలో స్టార్టర్ వద్ద కేబుల్‌ను కట్ చేసి ఎత్తుకుపోయారన్నారు. సుమారుగా 15 మంది రైతులకు సంబంధించిన బోర్ల వద్ద వైర్లు కత్తిరించుకు పోయినట్లు తెలిపారు. గతంలో కూడా పలుమార్లు ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని రైతులు వాపోయారు. పంటలు చేతికి వచ్చే సమయంలో వైర్లు అపహరించడంతో చాలా వరకు నష్టం వాటిల్లుతుందన్నారు. కొన్నేళ్లుగా వరుస దొంగతనాలు జరుగుతున్నప్పటికీ ఆ ముఠాను పట్టుకోలేకపోతున్నారన్నారు. రాత్రి సమయాల్లో ఎవరూ లేరని నిర్ధారించుకున్న తర్వాత వైర్లను కత్తిరిస్తున్నారని బాధిత రైతులు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నా పోలీసులు గట్టి చర్యలు చేపట్టడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు నష్టం కలిగించేలా దొంగతనానికి పాల్పడుతున్న ముఠాను పట్టుకొని కఠినంగా శిక్షించాలని, మళ్లీ ఇలాంటి చోరీలు జరుగకుండా చూడాలని వారు కోరుతున్నారు.

మిట్టమానుపల్లి వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలగొట్టి కాపర్ వైర్లు తీసుకెళ్లిన దుండగులు , మైదుకూరు ఇందిరమ్మ కాలనీ వద్ద వైర్లు కట్ చేసిన దుండగులు

అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు అన్యాయం చేయొద్దు

- సెంట్రలైజ్డ్ కిచెన్లపై పునరాలోచించాలి : తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె : కూటమి ప్రభుత్వం అర్హులైన విభిన్న ప్రతిభావంతుల పింఛన్ల విషయంలో అన్యాయం చేయవద్దని పిసిసి అధికార ప్రతినిధి ఎన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మళ్లీ పరిశీలన పేరుతో అర్హులైన విభిన్న ప్రతిభావం తుల పింఛన్లు తొలగిస్తున్నట్లు ఎక్కువగా వార్తలు వచ్చాయన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో 7లక్షల 86 వేల మంది విభిన్న ప్రతిభావంతులు పింఛన్లు పొందుతున్నారని తెలి పారు. వాటిలో 4 లక్షల 50 వేల మంది పింఛన్లు పరిశీలించగా లక్ష మంది అనర్హులుగా తేలారని ప్రభుత్వం చెబుతోందన్నారు. కడప జిల్లావ్యాప్తంగా 9,408 మంది అనర్హులు కాగా పులివెందుల నియోజ క వర్గంలో 1,708 మంది విభిన్న ప్రతిభా వంతులు అనర్హులని చెప్పడం శోచనీయ మన్నారు. అర్హత కలిగిన వారికి కూడా అనర్హుల జాబితాలో చేర్చడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం నిస్పాక్షికంగా మళ్లీ పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద ప్రస్తుతం ఉన్న విధానాన్ని రద్దుచేసి మండలానికి ఒక సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయడంపై ప్రభు త్వం పునరా లోచించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల కుటుంబాలు ఉపాధిని కోల్పోతాయని పేర్కొ న్నారు. ఉపాధిని తొల గించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా ఏళ్లుగా కొన్ని కుటుంబాలు మధ్యాహ్న భోజనం పథకం మీద ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు.

భారంగా ఇసుక ధరలు..ఆందోళనలో లబ్ధిదారులు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

గత వైసిపి ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక కొనుగోలు చేసుకోవాలంటే రూ.5,000 నుంచి రూ.7,000 పలికేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రూ.3,000, రూ.2,500కే ఇసుక సామాన్యులకు అందుబాటులోకి వచ్చిందని ప్రజలు ఎంతో సంతోషించారు. ప్రస్తుతం ఒక్కసారిగా ఇసుక ధరలు పెరగడంతో గృహ లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. వైసిపి ప్రభుత్వంలో ఉన్న ఇసుక ధరలనే కూటమి ప్రభుత్వంలో కూడా ఉన్నాయని వాపోతున్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి మంచి ఆలోచనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేసే వాళ్లు ధరలు పెంచుకొని సామాన్య పేద ప్రజలపై భారం మోపుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్, అధికారులు, అధిక ధరలకు ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. తక్కువ ధరకు ఇసుక ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

8 నుంచి వ్య.కా.స జాతీయ సమావేశాలు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

కడప జిల్లా చరిత్రలో మొదటిసారి అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు సెప్టెంబర్ 8, 9, 10వ తేదీల్లో జరగనున్నాయని, వాటిని జయప్రదం చేయాలని ఆసంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ కోరారు. స్థానిక సుందరయ్య భవన్‌లో గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్, మండల కార్యదర్శి గోవిందస్వామి మాట్లాడుతూ కడప జిల్లాలో భూమిలేని పేదల కోసం 25 మండలాలలో పెద్ద ఎత్తున భూ పోరాటాలు నిర్వహించామని తెలిపారు. వేలాది ఎకరాలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలు భూములను సాధించుకున్నారని తెలిపారు. ఈ సమావేశాలకు దేశం నలు మూలల నుండి ప్రజా పోరాటాలు చేస్తున్న వందలాది మంది జాతీయ నాయకులు, ఉద్యమాల్లో పాల్గొంటున్న పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, మాజీ మంత్రులతోపాటు అనేకమంది ప్రజానుకూల మేధావులు, ఆర్థిక విశ్లేషకులు హాజరుకానున్నారని వివరించారు. కార్యక్రమంలో హరి, పొట్టిగారి శ్రీనివాసులు, నాయుడు, చిన్నబ్బి, నాగ సుబ్బారాయుడు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

తగిన మోతాదులో ఎరువులు వాడాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

రైతులు భూసార పరీక్షలు నిర్వహించి, దానికి అనుగుణంగా తగిన మోతాదులో ఎరువులను వాడుకోవడం వల్ల ఖర్చు తగ్గుతుందని జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ అశోక్‌రెడ్డి రైతులకు తెలిపారు. మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్యం వారి సహకారంతో రైతులకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఘన జీవామృతం, ద్రవ జీవామృతం పంటలలో వాడుకోవడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. భూసారాన్ని పెంచవచ్చు అని తెలిపారు. బీజామృతంతో విత్తనశుద్ధి చేసుకోవడం వల్ల విత్తనం ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్లను నివారించవచ్చు అని వివరించారు. శనగ, మినుము పంటలలో చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎవి నరసింహారెడ్డి, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి సుచిత్ర, మండల వ్యవసాయ అధికారి సుజన, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మైదుకూరు రూరల్: రైతులకు మెరుగైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడానికి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇండిగ్యాప్ సర్టిఫికేషన్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడి ఎం. చంద్రనాయక్, ఎఒ బాలగంగాధర్ రెడ్డి, మైదుకూరు ప్రతినిధులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. శ్రీనివాస ట్రేడర్స్ ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. అధిక ధరలకు యూరియా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పురుగుమందులు, విత్తనాలు కొనుగోలుకు సంబంధించి తప్పనిసరిగా రైతులకు బిల్లు ఇవ్వాల న్నారు. నిబంధనలు అతిక్రమించే చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.

చిరుధాన్యాల సాగు వల్ల అధిక లాభాలు

పులివెందుల టౌన్ : చిరుధాన్యాల సాగు వల్ల రైతుకు అధిక లాభాలు వస్తాయని ఉద్యానవన కళాశాల ప్రొఫెసర్లు తెలిపారు. గురువారం స్థానిక వైఎస్ఆర్ ఉద్యానవన కళాశాలలో పులివెందుల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్.నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణ, స్వయం ఉపాధి కల్పనపై అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. యెద్దుల మేని గ్రామ రైతులకు శిక్షణనిచ్చారు. మునగ మొక్కలను, ఎరువులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు విజయ గోపాల్, అసోసియేట్ శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, రామాంజునేయరెడ్డి, డాక్టర్ శరత్‌కుమార్ రెడ్డి, వినయకుమార్‌రెడ్డి, ఉద్యానవన అధికారి రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అమర్నాథరెడ్డి

ఉచిత పశువైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని కుప్పగుట్టపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆర్థిక సహకారంతో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. పులివెందుల ఉపసంచాలకులు డాక్టర్ అమర్నాథరెడ్డి ప్రారంభించారు. జిల్లా వ్యాధి నిర్ధారణ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ మాధవి మాట్లాడుతూ జీవాలలో నట్టల నివారణ మందులు తాపించాలన్నారు. పేడ పరీక్ష చేసి తగిన మందులు మాత్రమే వాడడం ద్వారా జీవాలతో రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. వివిధ జబ్బుల నివారణ టీకాలను నిర్ణీత సమయంలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో చేయించుకోవాలని సూచించారు. జిల్లా పశుగణాభివద్ధి సంస్థ పశు వైద్యులు డాక్టర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రూ.1,350 విలువగల వీర్య నాలికలను రూ.150కే పాడి రైతులకు అందుబాటులో ఉంచిందని తెలిపారు. వీర్యాన్ని ఎదలో ఉన్న పశువులకు ఇప్పించడం ద్వారా 90 శాతానికి పైగా పెయ్య దూడలు పుట్టే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేంపల్లి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సి రవీంద్రనాథ్‌రెడ్డి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో 53 పశువులకు గర్భ సంబంధిత పరీక్షలు చేసి నిర్ధారించి తగిన మందులను ఉచితంగా ఇచ్చామని డాక్టర్ సాదిక్‌బాషా తెలిపారు. పాడి రైతులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, ఆత్మ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల రక్షణకు 1098 హెల్ప్‌లైన్

ప్రజాశక్తి - వేముల

పిల్లల రక్షణకు 1098 హెల్ప్‌లైన్ వినియోగించుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హసీనా సూచించారు. మండల వ్యాప్తంగా ఈనెల 27 వరకు అన్ని ఉన్నత పాఠశాలల్లో దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. దుగ్గన్నగారిపల్లి సెవెంత్ డే పాఠశాల, చాగలేరు పాఠశాలలో గురువారం చైల్డ్ హెల్ప్‌లైన్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ నంబరు 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. హెచ్‌ఎం జేసుదాసు, రాజారెడ్డి, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్నెట్, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి - మైదుకూరు రూరల్

మండలంలోని వనిపెంట జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఇంటర్నెట్, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రమణారెడ్డి మాట్లాడుతూ ఇంటర్నెట్ వల్ల ఎంత మంచి జరుగుతుందో, అంతే స్థాయిలో చెడు కూడా జరిగే అవకాశం ఉందని విద్యార్థులను హెచ్చరించారు. ముఖ్యంగా సోషల్ మీడియా వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చదువుకునే దశలో, నైపుణ్యాలు నేర్చుకునే సమయంలో సామాజిక మాధ్యమాల వలలో చిక్కుకుంటే భవిష్యత్తు నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంపల్లె : వేంపల్లె ఆయా విద్యుత్ సబ్ స్టేషన్ ల్లో మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎడిఇ వెంకట నాగేంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేంపల్లెలోని 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి ఐటిఐ ఫీడర్ లో ఎల్ సి తీసుకోవడం జరిగిందని చెప్పారు. రిజిస్టర్ కార్యాలయం , కెనరా బ్యాంక్ , బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, నాలుగు రోడ్ల కూడలి, పిరమిడ్ నగర్, మదర్ థెరిస్సా స్కూల్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. సిబ్బందికి సహకరించాలని కోరారు.

మెడికల్ అఫీసర్ సాగరి కుమారితో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

ఆస్పత్రి సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె ప్రభుత్వాసుపత్రిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆసుపత్రిని గురువారం ఎమ్మెల్సీ పరిశీలించారు. సమస్యలపై మెడికల్ అఫీసర్ సాగరి కుమారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న భవనాలు కూడా పూర్తయ్యేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. వైద్యుల కొరత, ఎక్సరే మిషన్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఒపిలో రోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని వైద్యులు ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. సమస్యలు లేకుండా చేస్తే రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జివి రమణ, డాక్టర్ డివి సుబ్బారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, మైసూరారెడ్డి, టిడిపి నేతలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి అందజేసిన సరుకులు

వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేత

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని భూమాయపల్లె వద్ద ఉన్న వృద్ధాశ్రమానికి మాజీ డిసిసి బ్యాంకు డైరెక్టర్ గుండంరాజు సుబ్బయ్య ఆధ్వర్యంలో గురువారం నిత్యావసర సరుకులు, బియ్యం, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశ్రమంలోని వృద్ధులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి పాటుపడతామన్నారు. కార్యక్రమంలో రఘురామిరెడ్డి, మహేష్, ఓబులరెడ్డి, సుబ్బిరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

ఐటిఐలో సీట్లకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె శ్రీకందుల ఓబుళరెడ్డి ఐటిఐలో మిగిలిన సీట్లకు ఈ నెల 26లోగా దరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపల్ ప్రసాదరావు గురువారం ఒక తెలిపారు. ఫిట్టర్, సివిల్, వెల్డర్, డీజిల్ మెకానిక్, ప్లంబర్ కోర్సులలో సీట్లు ఉన్నట్లు తెలిపారు. వెల్డర్, ప్లంబర్ కోర్సుల్లో చేరడానికి 10వతరగతి ఫైయిల్ అయిన వారు కూడా అర్హులన్నారు. డిజల్ మెకానిక్, సివిల్ కోర్సుల్లో చేరే విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. వివరాలకు వేంపల్లె ఐటిఐలో సంప్రదించాలని ఆయన సూచించారు.

పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తహశీల్దార్ అలీఖాన్ సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం అలీఖాన్ ఆధ్వర్యంలో పీఎస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. వినాయక విగ్రహాల మండపాలు ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ, పోలీస్, విద్యుత్ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఊరేగింపులో భారీ శబ్దాలు (డిజె) పెట్టడం నిషేధం అన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు సమన్వయం పాటించి పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కమిటీ నిర్వాహకులు బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వరద కిషోర్‌రెడ్డి, ఆర్ఐ లక్ష్మి, విఆర్ఒ రాజశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసుకోదలుచుకున్న వారు పోలీసుల అనుమతులు తప్పకుండా తీసుకోవాలని కలమల్ల ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆ మేరకు గురువారం ఆయన గ్రామస్తులతో పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రదేశంలో మద్యం, డీజేకు అనుమతి లేదన్నారు. రాత్రిపూట ఎక్కువ శబ్దంతో పాటలు పెట్టరాదని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, వాహ నాలు రాకపోకలకు సమస్య లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. అల్లర్లు, గొడవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కమిటీ వారిదేనని తెలిపారు.

వేంపల్లె : వినాయక చవితి పండుగను కులమతాలకు అతీతంగా సోదర భావంతో జరుపుకోవాలని తహశీల్దార్ హరినాథ్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సిఐ నర్సింహులు మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో టిడిపి మండల మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, బిజెపి నేత సుష్మా, ఫయాజ్, తక్కెల షరీఫ్, అహమ్మద్ అలీ, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

క్రీడల్లో బాలికోన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ గోవిందమాంబ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడాల్లో ప్రతిభ చాటుతున్నారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ స్వామిరెడ్డి తెలిపారు. జంప్ రోప్ పోటీలు నెల్లూరు జిల్లా కావలిలో నిర్వ హించారు. సి.జస్సి, గోల్డ్.. సిల్వర్ మెడల్స్, బి.నాగ శ్వేత, సిల్వర్ మెడల్.. పి.ఉమా మహేశ్వరీ, సిల్వర్ మెడల్ సాధించినట్లు ఆయన తెలిపారు. తెలుగు ఉపా ధ్యాయులు ఎల్. కొండారెడ్డి, పీడీ పుష్పలత, విజయలక్ష్మి, ఎలిజిబెత్ రాణి, కమాల్ బి, సంధ్యా రాణి, కే.సుమతి, కే. పరిమళ, భారతి, చెన్నమ్మ విద్యార్థులను ప్రోత్సహించి అభినందించారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DEVISION) COURT : : BANAGANAPALLI
O.S. NO. 5 / 2022

పాణ్యం రంగారెడ్డి గారి కీర్తివర్ధన్ రెడ్డి. ...వాది

V/S

మద్దినేని వెంకట శివుడు
తండ్రి పెద్ద సుబ్బన్న, దిగువ కొట్టాల గ్రామం,
పెద్దముడియం మండలం జమ్మలమడుగు తాలూకా
వై.ఎస్.ఆర్. (కడప) జిల్లా. ....ప్రతివాది

ప్రతివాదికి సమన్లు

పైన కనపరిచిన కోర్టు నందు వాది, ప్రతివాదిపైన ప్రామిసరి నోటు అమౌంటు రాబట్టు కొనుటకు దావా దాఖలు చేసి ఉన్నాడు. సదరు దావ నందు కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిను నీవు తీసుకోక పోవటం వల్ల కోర్టు వారి ఉత్తర్వులు మేరకు నీవు పై కోర్టు నందు తేదీన 9-9-2025 వ తేదన ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గాని లాయర్ ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని ఎడల కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానం చేయుదురు అని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

వాయిదా తేదీ. 9/9/2025

ఇట్లు
వి. వి. కృష్ణారెడ్డి
వాదిపరం అడ్వకేట్, నంద్యాలం